ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4

Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 242-L (NS)**

**Code No. : 242-L (NS)**

# ಶಿಕ್ಷಣ

# EDUCATION

# ರೂಢಿಯಾಗಿ ಶಿಕ್ಷಣ

# EDUCATION AS PRACTICE

(తెలుగు భాషాంతర)

( Telugu Version )

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**

**(New Syllabus)**

ದಿನಾಂಕ : 05. 06. 2017 ]

Date : 05. 06. 2017 ]

ಸಮಯ: ಮಧ್ಯಾಹ್ನ 2.00 ರಿಂದ 5.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60

Time : 2.00 P.M. to 5.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*

*Register Number of the Candidate*

**భాగము – I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. మనరాష్ట్రంలో, విషయాంశం మరియు పఠనాంశాలను తయారుచేయు భాద్యతగల సంస్థ

(A) KSQAAC (B) KSEEB

(C) DSERT (D) DIET

2. డ్యూయి కల్పనను మార్పుచేసి, బోధనను స్వీయావలోకన అభ్యసనగా చేసి గొప్పదనంకు పాత్రుడైన వ్యక్తి

(A) రాబర్ట్ గ్యానె (B) గిబ్స్

(C) జాన్సన్ (D) ఆండ్రు పొల్లార్డ్

3. నిర్మాణాత్మక విద్యా విధానంకోసం పాఠశాలా సంస్కృతి కలిగి ఉండాల్సిన అంశాలేమనగా

I. సృజనాత్మక ఆలోచనకు అవకాశాలు

II. శ్రేష్ఠతకుగాను స్వభావాన్ని అలవరచుకోవడం

III. తప్పులు కాకుండా చూసుకోవడం

IV. అధ్యాపకులకు స్వేచ్ఛనివ్వడం

(A) I, II మరియు IV (B) I మరియు III

(C) I, II మరియు III (D) II, III మరియు IV

4. విద్యార్థులలో లోతైన అవగాహనకై ఉపాధ్యాయుడు రూపించుకోవాల్సిన కృత్యాలు

(A) పూనుకొను ( Engage ) కృత్యాలు (B) వివరణా కృత్యాలు

(C) అన్వేషణా కృత్యాలు (D) మూల్యాంకన కృత్యాలు

5. సంపన్మూలాలను ఉపయోగించుకొనెడి ప్రముఖ లక్ష్యం

(A) విద్యార్థులకు ప్రేరణ (B) అభ్యసనను అనుకూలింపచేయుట

(C) విద్యార్థులను ఆకర్షించుట (D) బోధనకు పూరకంగా ఉపయోగించుకొనుట

6. సహకార అభ్యసనంయొక్క అన్వయం అనగా

I. వికసన సమీప వలయంలో శిశువుకు చేయూత నివ్వడం

II. బోధన-అభ్యసన ప్రక్రియలో ఎక్కువగా సహకరించడం

III. గుంపులలో అభ్యసనను ప్రోత్సహించుట

IV. పరస్పర సహకారంతో నేర్చుకొనుటకు ప్రోత్సహించడం

(A) I, III మరియు IV (B) II మరియు IV

(C) I మరియు II (D) II, III మరియు IV

7. పాఠశాల అభివృద్ధికి అత్యంత ప్రముఖమైనది

(A) పనివారి నియామకం (B) పనివారి స్వీయాభ్యసన

(C) పనివారిమధ్య సహకారం (D) పనివారికిచ్చెడి వసతులు

8. NCF 2005 ప్రకారం పిల్లల్లో జ్ఞాన రచనకు అడ్డంకి

(A) ప్రశ్నించడం (B) కంఠపాఠ అభ్యసనం

(C) స్వీయావలోకనం (D) సహకార అభ్యసనం

9. తాదాత్మ్యానుభూతి ( Empathy ) యొక్క ప్రముఖ లక్షణం

(A) మానసిక స్థిరత (B) బహుముఖ ఆలోచన (చింతన)

(C) పరిణామాలను ఊహించడం (D) సంవేదనాశీలత ( Sensitivity )

10. 'భారరహిత అభ్యసనం' గురించి శిఫారసుచేసిన నివేదిక

(A) కొఠారి నివేదిక (B) వుడ్స్ నివేదిక

(C) యశ్ పాల్ నివేదిక (D) మొదలియార్ నివేదిక

## భాగము – II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. విద్యార్థులలో స్వీయావలోకన నైపుణ్యాన్ని ఎలా పెంపొందించగలరు ?

12. తరగతి సంవాహనలో మార్గదర్శనంచేసెడి పొజిషన్ పేపర్ (స్థాన చిత్రణ పత్రిక)లో సూచించిన ఏవేని రెండు సూత్రాలను వివరించండి.

13. అధ్యాపకులు బహుముఖ ప్రజ్ఞావంతులుగా ఉండాలి ? ఎందువల్ల ?

14. ఉత్తమ పాఠశాల పంచాంగం అని ఏ అంశాల ద్వారా నిర్ణయింపబడును ?

15. వైగాట్స్కీగారి జ్ఞానాత్మక వికసన సిద్ధాంతంయొక్క ఏవేని రెండు అంశాలను వివరించండి.

16. పాఠశాలలో సహభాగత్వం తీర్మానాన్ని చేయుటయొక్క మహాత్వాన్ని వివరించండి.

17. విద్యార్థులలో సృజనశీల ఆలోచనను మీరెలా పెంచగలరు ?

18. పాఠశాల విషయాంశం సంవహనంలో పాఠ్యపుస్తకంయొక్క పాత్ర ఎలా ఉండాలి ?

## భాగము – III

కింది ప్రతి ప్రశ్నకు మరొక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి మాత్రం ఒక పేజీకి మించకుండ జవాబు రాయండి : 8 × 5 = 40

19. సమన్వయ, అభ్యసనా సహకార తరగతిని సృష్టించుటకు మీరెటువంటి చర్యలు తీసుకుందురో ఉదాహరణలతో చర్చించండి.

*లేదా*

భారరహిత అభ్యసనంలో మదింపు పాత్రను ఐదు మూల్యాంకన సాధనాల ఉదాహరణలతో చర్చించండి.

20. మీ నికట సేవా అవధి ( Intership ) అనుభవంతో పాఠశాల నిర్వహణ క్రమంలో కింది ప్రక్రియల ప్రాముఖ్యతను వివరించండి.

    i) దూరదృష్టి

    ii) ప్లానింగ్

*లేదా*

పాఠశాలను ఒక ఉత్తమ సంస్థగా రూపదిద్దుటలో కింది అంశాలు పాత్రను వివరించండి.

i) అంతర్-సంపర్కం మరియు సహభాగిత్వం

ii) సంపన్మూలాలు

21. విమర్శనాత్మక విద్యావిధానం అనుసరించెడి ఉపాధ్యాయుడిగా, మీరు ఎంచుకున్న పాఠానికి విద్యార్థులకు కలుగజేసెడి ఐదు అనుభవాలను గురించి రాయండి.

*లేదా*

మీరు ఎంపికచేసుకున్న పాఠానికి అభ్యసనను అనుకూలింపచేయుటకు కృత్యాధారిత అభ్యసనా పద్ధతి ఎలా అలవరచుకుందురు ? ఏవేని ఐదు క్రమాలను లేదా మార్గాలను ఉదహరించండి.

22. మానవ సంపన్మూలం ఒక అభ్యసనా సంపన్మూలం ఎట్లు ? ఉదాహరణలతో వివరించండి.

*లేదా*

అభ్యసనా సంపన్మూలాలు సౌందర్యోపాసనను ఎలా పెంపొందిస్తాయి ? ఉదాహరణలతో వివరించండి.

23. శిశుకేంద్రిత విద్యా విధానం కల్గియుండాల్సిన ఏవేని ఐదు లక్షణాలను వివరించండి.

*లేదా*

ఉపాధ్యాయులకు స్వీయావలోకన జర్నల్ తరగతి ప్రక్రియలో ఎలా ఉపయోగపడుతుందో వివరించండి.

24. మీరే ఎంపిక చేసుకున్న అభ్యసనాంశానికి ఐదు సంపన్మూలాలను ఎన్నుకుని, మీ ఎంపికను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.

*లేదా*

కృత్యాలు అభ్యసనా సంపన్మూలాలు. ఉదాహరణలలో విశ్లేషించండి.

25. ఒక నిర్మాణాత్మక తరగతి, సాంప్రదాయిక తరగతికంటె ఏవిధంగా భిన్నమైనది ? ఏవేని ఐదు లక్షణాలను ఉదాహరణలతో విశదీకరించండి.

*లేదా*

అభ్యసనార్థికేంద్రిత తరగతి నిర్మాణంలో ఉపాధ్యాయుడి పాత్ర మరియు కర్తవ్యాలను ఉదాహరణలతో విశదీకరించండి.

26. మీ విద్యార్థులలో నిర్ణయాలు తీసుకోగల నైపుణ్యం ఉంచని మీరెట్లు గుర్తించగలరు ? ఉదాహరణలతో చర్చించండి.

*లేదా*

ఒత్తిడిని తట్టుకునే నైపుణ్యాన్ని విద్యార్థులలో మీరెట్లు పెంపొందించగలరు ? ఉదాహరణలతో చర్చించండి.